వాడవాడలా అట్టహాసంగా స్వాతంత్ర్య దినోత్సవం

- పట్టణంలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా
- జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రముఖులు
- ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు, విద్యార్థుల ర్యాలీలు

బ్రిటీష్ వాళ్ల నుంచి విముక్తి పొందేందుకు.. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ప్రాణాలను సైతం లెక్క చేయకుండా భారతీయులు పోరాడారని పలువురు వక్తలు పేర్కొన్నారు. తెల్లవారి తుపాకీ గుండ్లకు గుండెను అడ్డం పెట్టి వీరోచిత పోరాటాలు చేశారని తెలిపారు. ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే నేడు మనకు స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిందని అన్నారు. శుక్రవారం అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఘనంగా వాడవాడలా స్వాతంత్ర్య దినోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల వేషధారణలు, విద్యార్థుల ర్యాలీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



అమరవీరుల స్థూపం వద్ద మాజీ ఎమ్మెల్యే శివకుమార్



జెండా ఆవిష్కరించిన సబ్‌కలెక్టర్ సంజనా సింహ

తెనాలి: 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని తెనాలిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో తెనాలి సబ్‌కలెక్టర్ వి.సంజనా సింహ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యాలయ పరిపాలన అధికారి శ్రీధర్ బాబు, రెడ్‌క్రాస్ తెనాలి చైర్మన్ ముమ్మనేని భానుమతి, డిప్యూటీ తహసీల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక గంగానమ్మపేటలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జెండా వందనం చేశారు. అనంతరం, రణరంగ చౌక్‌లోని క్విట్‌ఇండియా ఉద్యమ అమరవీరుల స్థూపాలను సందర్శించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, వైస్ చైర్మన్ అత్తోట నాగవేణి, తెనాలి ఎంపీపీ ధర్మరాజుల చెన్నకేశవులు, పార్టీ పట్టణ అధ్యక్షుడు దేసు శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు చెన్నుబోయిన శ్రీనివాసరావు, కొల్లిపర మండల అధ్యక్షుడు కల్లం వెంకటప్పారెడ్డి, పార్టీ నేతలు బూరెల దుర్గాప్రసాద్, మన్నవ ప్రభాకర్, తాడిబోయిన రమేష్, కఠారి హరీష్, కాకి దేవసహాయం, కాళిదాసు సత్యం, గోల్డ్ రహిమా, వంపుగళ్ల కృష్ణ, ప్రసాదం సురేష్, పినపాటి అనిల్, మున్సిపల్ కౌన్సిలర్లు షేక్ దుబాయ్ బాబు, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ క్యాడెట్ల తిరంగా ర్యాలీ..



22 ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సీసీ క్యాడెట్ల ర్యాలీ

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక 22వ ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఆకుల ఉదయ్ కుమార్ పర్యవేక్షణలో ఎన్‌సీసీ క్యాడెట్లతో పట్టణంలో తిరంగా సైకిల్ ర్యాలీని బోసురోడ్డు నుంచి ఐతానగర్‌లోని బెటాలియన్ కార్యాలయం వరకు నిర్వహించారు. 170 మంది ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు. బెటాలియన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కల్నల్ మహేష్, కేఎస్ మున్సిపల్ హైస్కూలు, ఎన్‌సీఆర్ మున్సిపల్ హైస్కూలు, రావి సాంబయ్య మున్సిపల్ బాలుర హైస్కూలు, కేంద్రీయ విద్యాలయ, ఎన్‌ఎస్‌ఎస్ మున్సిపల్ హైస్కూలు, వీఎస్సార్ అండ్ ఎన్‌వీఆర్ కాలేజీ ఎన్‌సీసీ అధికారులు పరిశా సర్దార్, కె.స్వామి, కేర్ టేకర్లు అశోక్, అర్జున్, బెటాలియన్ పీఐ స్టాఫ్ సుబేదార్ మేజర్ గురుదీప్ సింగ్, సుబేదార్ సేవాదేవ్, సుబేదార్ రాకేష్‌కుమార్ పాల్గొన్నారు. బుర్రిపాలెం రోడ్డులోని వెస్ట్‌బెర్రీ విద్యాసంస్థలో జరిగిన వేడుకల్లో మండల తహసీల్దార్ కేవీ గోపాలకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రధానోపాధ్యాయుడు టీవీ సుబ్రహ్మణ్యం, విద్యార్థులు పాల్గొన్నారు. గాంధీచౌక్‌లోని మహాత్మాగాంధీ విగ్రహానికి గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం తరఫున పుష్పాంజలి ఘటించారు. అధ్యక్షుడు పెండేల సుబ్బారావు, కోశాధికారి గుర్రం భాస్కర వెంకటసుధీర్, తెనాలి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల శ్రీనివాసరావు కార్యదర్శి జీవీపీ గుప్తా, కోశాధికారి తాళ్లూరి రామచంద్రరావు, తెనాలి పట్టణ వాసవి సేవాదళ్ అధ్యక్షుడు యక్కల శ్రీమన్నారాయణ, వాసవి సేవాసమితి సహాయ కార్యదర్శి తాళ్లూరి సూర్యనారాయణ, ఆర్యవైశ్య ప్రముఖులు తాళ్లూరి వెంకటేశ్వరరావు, దేసు శ్రీనివాసరావు, తల్లం మారుతి ప్రసాద్ పాల్గొన్నారు.

జాతీయ జెండాకు గౌరవ వందనం..

తెనాలి రూరల్: పట్టణ పరిధి కొత్తపేటలోని తెనాలి కోర్టుల ప్రాంగణంలో 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి డి.శ్రీనివాసులు జాతీయ జెండాను ఎగురవేశారు. తెనాలి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బేతాళ ప్రభాకర్ జెండాను ఆవిష్కరించారు. న్యాయమూర్తులు ఎం.ఇందిరా ప్రియదర్శిని, ఎం.శ్రీధర్, పి.రాజశేఖర్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. తెనాలి తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో తహసీల్దార్ కేవీ గోపాలకృష్ణ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో జాతీయ జెండాను అన్ని పోలీస్‌స్టేషన్‌లలో ఆవిష్కరించారు. తెనాలి సబ్ డివిజనల్ కమాండ్ కంట్రోల్ కార్యాలయంపైన డీఎస్పీ బి.జనార్ధనరావు, వన్‌టౌన్, టూ టౌన్, రూరల్ సర్కిల్ కార్యాలయాల్లో సీఐలు మల్లికార్జునరావు, రాములు నాయక్, ఎస్.రమేష్‌బాబు, ఆర్.ఉమేష్ జాతీయ జెండాలను ఎగురవేశారు. ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు. తెనాలి జీఆర్పీ పోలీసుల ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎస్ఐ వెంకటాద్రి జాతీయ జెండాను ఆవిష్కరించారు.



కోర్టుల ప్రాంగణం కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు



కొల్లిపర పోలీస్ స్టేషన్‌లో మహనీయులకు నివాళులర్పిస్తున్న ఎస్ఐ కోటేశ్వరరావు

ఫ్రెండ్స్ కళాసమితి ఆధ్వర్యంలో..

అయితానగర్‌లోని రావిచెట్టు సెంటరులో ఫ్రెండ్స్ కళా సమితి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథి గాలి రవికుమార్ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు, సమితి బాధ్యులు పీటర్ సైమన్ కనకాంబరం, చంద్రశేఖర్, ఇజ్రాయెల్ పాల్, బట్టు జక్కరయ్య, గంగరాజు, రత్నరాజు పాల్గొన్నారు. చెంచుపేటలోని జీడీసీసీ బ్యాంక్ పైభాగంలోని జేఆర్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ కార్యాలయంలో వేడుకలను నిర్వహించారు. సంస్థ అధినేత, గ్రీస్ ఫౌండేషన్ అధ్యక్షుడు కైతేపల్లి షాలేంరాజు జెండా ఆవిష్కరించారు. కె.మదన్ హనుమంతురెడ్డి, సీనియర్ న్యాయవాది సుద్దపల్లి మురళీధర్, నలుకుర్తి రవికుమార్, సాపాటి శ్రీనివాస్, సుందర్, గౌతమ్, నరేంద్ర, నలుకుర్తి చందు పాల్గొన్నారు.

కొల్లిపర: మండలంలోని 20 గ్రామాల్లో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ పి.కోటేశ్వరరావు జెండా ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ జి.సిద్ధార్థ రెవెన్యూ సిబ్బందితో కలిసి జెండా ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భీమవరపు పద్మావతి, ఎంపీడీవో విజయలక్ష్మి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో..



రోటరీ క్లబ్ జెండా వందనంలో చిత్రలేఖన విజేతలు

రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. సంస్థ కార్యాలయంపై జాతీయ జెండాను క్లబ్ అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. గత ఆదివారం నాజరుపేటలోని శ్రీఅరవింద విద్యాకేంద్రంలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో విజేతలకు శుక్రవారం నగదు బహుమతులు, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణచంద్, గుమ్మడి నారాయణరావు, చేతన్‌రాజ్ కొఠారి, ఈదర శ్రీనివాసరావు, గుత్తా వెంకటరత్నం, కన్నెగంటి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. కవిరాజు పార్కులోని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో అసోసియేషన్ అధ్యక్షుడు మొవ్వా సత్యనారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సంఘ నాయకులు, సభ్యులు పూర్ణచంద్రరావు, కోటయ్య, చలమయ్య, రామమూర్తి, ఆదినారాయణ, ఈశ్వర్‌చంద్, రమేష్, నాగేంద్రయ్య, రామకృష్ణ పాల్గొన్నారు. షరాఫ్‌లోని బజార్ మాజేటి నాగేశ్వరరావు వీధిలో శ్రీకామాక్షి స్వర్ణకార సంఘం వేడుకలు నిర్వహించారు. స్వర్ణకార సంఘంలోని సీనియర్ పెద్దలను సన్మానించారు. కొమ్మూరి రవికుమార్, ముంతా దుర్గా, వీరమల్లు భద్రయ్య, ఆదామ్ షఫీ రెహమాన్, తిరువీధుల సాంబశివరావు, టేకు బాల, వీరమల్లు బాలాజీ, వేమలూరి సాయి పాల్గొన్నారు. స్వర్ణకార సంఘ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి షేక్ నాసర్ అహ్మద్, కోశాధికారి మునగాల వాసు పర్యవేక్షించారు.



మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పద్మావతి, ఎంపీడీవో విజయలక్ష్మి

మాజీ ఎమ్మెల్యే శివకుమార్ జన్మదిన వేడుకలు

తెనాలి: వైఎస్సార్ సీపీ తెనాలి నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ జన్మదిన వేడుకలను శుక్రవారం స్థానిక గంగానమ్మపేటలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక, వైస్ చైర్మన్ అత్తోట నాగవేణి, పార్టీ మహిళా నేతలు మన్నవ శాంతిశ్రీ, కౌన్సిలర్లు కొర్ర యశోద, పెదలంక లక్ష్మీలావణ్య తదితర మహిళా నేతలు శివకుమార్ సమక్షంలో జన్మదిన కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా శివకుమార్‌పై రూపొందించిన ఆడియో సాంగ్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో తెనాలి జెడ్పీటీసీ పిల్లి ఉమాప్రణతి, తెనాలి ఎంపీపీ ధర్మరాజుల చెన్నకేశవులు, పార్టీ పట్టణ అధ్యక్షుడు దేసు శ్రీనివాసరావు, కౌన్సిలర్లు తోట రఘురామ్, యాతాటి అనిల్, కుర్రా సుజాత, పెచ్చింగ్ సుభాని, న్యాయవాధులు ఎలిజెబెత్ రాణి, చింకా సురేష్, డి.మల్లికార్జునరెడ్డి, కేఎం విల్సన్, గుంటూరు కృష్ణ, పార్టీ నేతలు పెదలంక వెంకటేశ్వర్లు, కాళిదాసు వెంకటేశ్వరరావు, పాటిబండ్ల శ్రీనివాసరావు, పెసర్లంక రమణ, కోలా వాసు, కొడాలి క్రాంతి, దేవరపల్లి భూషణం, కసుకుర్తి నాగమల్లేశ్వరరావు, చిక్కాల రవీంద్ర, టెక్స్ బాల, భీమవరపు శివకోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శివకుమార్ సమక్షంలో విడుదల చేస్తున్న ఆడియో క్యాసెట్

నొప్పులపై అవగాహన సమావేశం

తెనాలి: పట్టణ చెంచుపేట అమరావతి కాలనీలోని కమ్యూనిటీ హాలులో తెనాలి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆగస్టు నెల సమావేశం శుక్రవారం నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉదయం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సంజన క్లినిక్ ఫిజియో థెరపిస్టులు డాక్టర్ కె.వెంకటకుమార్, డాక్టర్ కేఆర్ విష్ణుప్రియలు నొప్పులపై అవగాహన కల్పించారు. మెడ, భుజం, నడుము, మోకాళ్ల నొప్పులకు కారణాలలను తెలియజేసి, నివారణ మార్గాలను వివరించారు. షుగర్, రక్తపోటు, పక్షవాతం, గుండెపోటు బాధితులు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. అనంతరం వైద్యులను సత్కరించారు. ఈనెలలో జన్మదినాలున్న సంఘ సభ్యులు కె.వెంకటేశ్వరరావు, కేడీవీ సుబ్బారావు, కె.ఆంజనేయ ప్రసాద్, పి.బాలస్వామి చౌదరి, గుత్తా వెంకటరత్నం, ఎం.దుర్గాప్రసాద్, ఆర్.మల్లేశ్వరరావులను సత్కరించి జ్ఞాపికలను బహూకరించారు. సంఘ అధ్యక్షుడు గుమ్మడి నారాయణరావు, కార్యదర్శి కె.నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు పి.రాంబాబు, సంయుక్త కార్యదర్శి ఆర్.భుజంగరావు, కోశాధికారి పి.మల్లికార్జునరావు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.



సత్కారం అందుకున్న సభ్యులతో సంఘ బాధ్యులు

కాచి చల్లార్చిన నీటిని తాగాలి

కొల్లిపర: వాతవరణంలో మార్పుల కారణంగా అధిక వర్షాలు నమోదు అవుతున్నాయని.. కావున ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తీసుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ గంటా నేహా సూచించారు. మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని 20 గ్రామాలలోని ప్రధాన కూడలిలో వైద్యశిబిరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె ఆయా గ్రామాల వైద్య శిబిరాలను పరిశీలించి మాట్లాడారు. జర్వం, జలుబు, దగ్గు, విరోచనాలు వంటి రోగాలు రాకుండా ముందస్తుగా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ఏఎన్ఎమ్‌లు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



వైద్య శిబిరాలను పరిశీలిస్తున్న డాక్టర్ నేహా

కనులపండువగా పద్మావతి అమ్మవారి జన్మదినం

తెనాలి టౌన్: రూరల్ మండలం బుర్రిపాలెం గ్రామంలో శ్రీ సర్వదేవ పరంజ్యోతి మానవసేవ ఆలయంలో శుక్రవారం శ్రీ పరంజ్యోతి భగవతి పద్మావతి అమ్మవారి జన్మదిన వేడుకలను భక్తులు కనులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా



అమ్మవారిని అష్టలక్ష్మిగా అలంకరించారు. విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని అష్టలక్ష్మి పూజ, సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. భగవత్ దాసాజీ అచ్యుతాజీ పాల్గొని పద్మావతి అమ్మవారి విశిష్టతను వివరించారు.

పంట పొలాలను ముంచిన గుంటూరు నల్లా డ్రెయిన్

తెనాలి: మంగళగిరి నియోజకవర్గం కాజ నుంచి సంగంజాగర్లమూడి వరకు గుంటూరు నల్లా డ్రెయిన్‌ను వెడల్పు చేసి.. శాశ్వత ప్రాతిపదికన ఆధునీకీకరించాలని రూరల్ మండలంలోని హాఫ్‌పేట, ఖాజీపేట, కొలకలూరు గ్రామాల రైతులు అభిప్రాయపడ్డారు. అప్పుడే తమ పంట పొలాలకు సమస్యలు పరిష్కారమవుతాయని, గుంటూరు నల్లా డ్రెయిను ఆధునీకీకరణను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. సీపీఎం పార్టీకి చెందిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రతినిధి బృందం శుక్రవారం ముంపునకు గురైన పంటపొలాలను పరిశీలించారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎస్.భావనారాయణ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి ఆయా ప్రాంతాల్లోని రైతులతో మాట్లాడారు. గుంటూరు నల్లా డ్రెయిన్ సమస్యలను రైతులు, కౌలు రైతులు రెడ్డి రవి, కిరణ్ కుమార్, యలవర్తి కాంతారావు, వల్లూరి సుజారావు, వై.నాగేశ్వరరావు, పెదపూడి మాణిక్యాలరావు, మెరుగుపల్లి నిరీక్షణరావు, తదితరులు రైతునేతల ఎదుట తమ వేదనను తెలిపారు.



ముంపునకు గురైన పంటపొలాల వద్ద రైతులతో నాయకులు

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా వద్ద చైర్‌పర్సన్ రాధిక



వహాబ్‌చౌక్‌లో జెండా వందనం చేస్తున్న వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ సుజాత

ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవం

తెనాలి టౌన్: మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ దేశభక్తి పెంపొందించుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక పేర్కొన్నారు. శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. వేడుకల్లో చైర్‌పర్సన్ రాధిక, ఇన్‌చార్జి కమిషనర్ వీఎం.లక్ష్మీపతిరావు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. వైస్‌చైర్మన్ అత్తోట నాగవేణి, కౌన్సిలర్ పేరం సంజీవరెడ్డి, మున్సిపల్ ఇంజనీర్ శ్రీకాంత్, ఆర్వో రాంప్రసాద్, హెల్త్ ఆఫీసర్ ముువ్వా యేసుబాబు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వాణి, మేనేజర్ విల్సన్ జయకర్, మున్సిపల్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక కొత్తపేటలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ డి.చెన్నకేశవులు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో అత్తోట దీప్తి, ఎంఈవో ఎం.లక్ష్మీనారాయణ, ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ ఎ.శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో వైవీడీ ప్రసాద్, పలువురు అధికారులు పాల్గొన్నారు. స్థానిక బోసురోడ్డులోని జనసేన పార్టీ కార్యాలయం వేడుకల్లో జనసైనికులు, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొని జెండా వందనం చేశారు. చెంచుపేటలోని విద్యుత్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీవీ చిరంజీవి పాల్గొని జెండా ఆవిష్కరించారు. డీఈఈ బోరుగడ్డ అశోక్‌కుమార్, పలువురు ఏఈలు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ యార్డులో..

స్థానిక సుల్తానాబాద్‌లోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. యార్డు ఉన్నతశ్రేణి కార్యదర్శి సీహెచ్‌వీ సుబ్బారావు పాల్గొని జెండా ఆవిష్కరించారు. మండల వ్యవసాయాధికారి కె.సుధీర్‌బాబు, యార్డు సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక మారీసుపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ తెనాలి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చందు సాంబశివుడు పాల్గొని జెండా వందనం చేశారు. కార్యక్రమంలో పి.నాగసూర్యశశిధరరావు, మల్లవరపు ప్రసాద్, పెనుగొండ శివకుమార్, స్టీవెన్‌బాబు, అనిల్, శ్రీనివాస్, వెంకటేష్, రమేష్, అయ్యప్ప, కోటేశ్వరరావు, కృష్ణ, మల్లికార్జున, శ్రీను, శంకరరావు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో..

వహాబ్‌చౌక్‌లో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. 13వ వార్డు కౌన్సిలర్ కుర్రా సుజాత పాల్గొని జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. కుర్రా శ్రీను, ఎం.భానుమతి, పెసర్లంక రమణ, ఎన్ఆర్‌కె శర్మ, పసుపులేటి త్రిమూర్తి పాల్గొన్నారు. జేఎంజే మహిళా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో త్రీటౌన్ సీఐ ఎస్.రమేష్‌బాబు పాల్గొని జెండా వందనం చేశారు. ప్రిన్సిపాల్ సిస్టర్ శాంత, వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ రోజిలిన్, ఫాదర్ విన్సెంట్, అధ్యాపకురాలు పి.పద్మలత, విద్యార్థులు పాల్గొన్నారు. సుల్తానాబాద్‌లోని మార్తా గ్రూఫ్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వై.ఈశ్వర్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపల్ పి.ఆదిలక్ష్మి, మేనేజర్ గిద్యోను పాల్గొన్నారు.

క్లుప్తంగా

దుర్గాదేవికి లక్ష గాజులతో అలంకరణ



తెనాలి టౌన్ : స్థానిక బాలాజీ రావుపేట ప్రధాన అయ్యప్ప స్వామి ఆలయంలో శ్రావణమాస పూజలను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో కొలువైన దుర్గాదేవి అమ్మవారిని లక్ష గాజులతో అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకుడు దుర్భ హరిబాబుశాస్త్రి అమ్మవారికి పూజాది కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదం అందజేశారు. విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించి తరించారు.

స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులకు సత్కారం




తెనాలి రూరల్: తెనాలిలోని స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులను రెవెన్యూ అధికారులు శుక్రవారం సత్కరించారు. స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా పట్టణానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధులు, వారి కుటుంబ సభ్యులను సత్కరించి పండ్లు అందజేశారు. గతంలో ప్రభుత్వం తమకు గుంటూరులో కేటాయించిన స్థలం వివరాలు తెలియడం లేదని చిలకపాటి రజితకుమారి తహసీల్దార్ దృష్టికి తీసుకురాగా.. గుంటూరు తహసీల్దార్‌తో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

ఉచిత వైద్య శిబిరం



తెనాలి టౌన్: స్థానిక గువరయ్య కాలనీ శివారు పూలే కాలనీలో శుక్రవారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ వీఎం.లక్ష్మీపతిరావు పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమైనట్లు చెప్పారు. ఈ ప్రాంతాల్లో అంటు వ్యాధులు ప్రబలకుండా సమగ్ర శానిటేషన్ చర్యలు చేపట్టామని అన్నారు. అదే విధంగా ప్రజలకు ఉచితంగా మెడికల్ క్యాంప్ నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని.. కాచి చలార్చిన నీటిని తాగాలని ఆయన ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ ముువ్వా యేసుబాబు, పలువురు వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి యువత కృషి చేయాలి



వల్లభాపురం(కొల్లిపర): డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ రచించిన రాజ్యాంగంలోని అంశాలను యువత అవగాహన పెంచుకుని సమాజంలో అన్యాయం, అసమానత్వం రూపుమాపి గ్రామం అభివృద్ధికి కృషి చేయాలని విశ్రాంత జిల్లా విద్యాశాఖాధికారి పి.మధుసూదన రావు తెలిపారు. శుక్రవారం మండల పరిధి వల్లభాపురం గ్రామంలోని పికెవారిపాలెంలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించి.. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ సైనికుడు గడ్డం బాబురావు, కండెక్టర్ నాగేశ్వరరావు, పీకే హరికృష్ణ, పూర్ణయ్య, రత్తయ్య, బుల్లయ్య, రవీంద్ర, చంటి, భూషణం, రమేష్, రాకేష్, స్వాతిక్, జయంత్, హర్ష, నాగరాజు, పండు, అంజి, సంతోష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు అభినందనలు

కొల్లిపర: కొల్లిపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024-25లో పదో తరగతిలో ప్రతిభ చూపిన ముగ్గురు విద్యార్థినులకు పాఠశాల పూర్వ విద్యార్థి, జాతీయ రహదారుల సర్వీస్‌లో విధులు నిర్వహించి రిటైర్డ్ అయిన అత్తోట గ్రామ నివాసి యర్రు బాలకృష్ణ శుక్రవారం ప్రోత్సాహం కింద నగదు అందించినట్లు హెచ్ఎం సౌజన్య తెలిపారు. గరిక విష్ణుప్రియ కావేరికు రూ.25 వేలు.. ఆరే లోకేశ్వరికు రూ.15 వేలు.. బి.మానసకు రూ.10 వేలు అందించి అభినందించారు. కార్యక్రమంలో భీమవరపు వేణుగోపాలరెడ్డి, ఉపాధ్యాయులు వెలుగు ఫణి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటరావు పాల్గొన్నారు.

తెనాలి: పట్టణానికి చెందిన మొవ్వా విజయలక్ష్మి స్మారక సేవా సమితి ఆధ్వర్యంలో గత మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు 8 మందికి రూ.5 వేల చొప్పున మొత్తం రూ.40 వేలను అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక కొత్తపేటలోని దొడ్డపనేని ఇందిర మున్సిపల్ హైస్కూలులో మండల తహసీల్దార్ కేవీ గోపాలకృష్ణ చేతుల మీదుగా ఈ నగదును పంపిణీ చేశారు.